విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన


మెడల్స్ పొందిన విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ తదితరులు

మోతీనగర్: చిన్నారులు బాల్యదశలో పౌష్టికాహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి అవగాహన కల్పించాలని న్యూట్రిషన్ కోచ్ సంతోష్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మూసాపేట డివిజన్‌లోని బడ్స్ అండ్ బ్లూమ్స్ పాఠశాలలో చిన్నారులకు న్యూట్రిషన్‌పై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్‌ను పాఠశాల కరస్పాండెంట్ శశిభూషణ్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తులసి దామోదర కల్యాణం


కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్‌లోని శారద శృంగేరి శంకరమఠం ఆవరణలో కార్తీక మాసం కేసర భద్ర ద్వాదశి సందర్భంగా బుధవారం రాత్రి తులసి దామోదర కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా గోత్ర నామాలతో కల్యాణం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మాధికారి సీఏస్‌ఆర్ మూర్తి మాట్లాడుతూ.. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం 8 గంటలకు జ్వాలాతోరణం, 9 గంటలకు చండీ హోమం, సాయంత్రం 6 గంటలకు జ్యోతి లింగార్చన ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక పౌర్ణమి రోజు జరిగే వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగాలి



కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, బండి రమేష్ తదితరులు

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

కేపీహెచ్‌బీకాలనీ: నేటి బాలలే రేపటి పౌరులని, బాల్యంలోనే మన దేశ గొప్పతనాన్ని తెలుసుకోవడంతో పాటు దేశానికి సేవ చేసే విధంగా ప్రతి ఒక్కరూ ఎదగాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ జవహర్‌లాల్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో గురువారం జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఇటీవల కాలంలో ప్రాంతం, మతం, కులం పేరుతో నెహ్రూ, ఇందిరాగాంధీ సాధించిన ఖ్యాతిని మరుగున పర్చాలని చూస్తున్నారని, కానీ అలా ఎన్నటికీ జరగదన్నారు. మొదటి ప్రధానిగా నెహ్రూ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. బాల బాలికలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సమాజానికి ఉందన్నారు. చిన్నారుల కూచిపూడి నాట్యం, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. అనంతరం పలువురు విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, సునీల్ కుమార్ యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, కృష్ణ రాజ్‌పుత్, సతీష్, శివచౌదరి, బచ్చు మల్లి, వాసు, రమణ, అశోక్, సుధాకర్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరిస్తా


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రాంనరేష్ నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. గురువారం కాలనీ వాసులు, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కాలనీ వాసుల సమిష్టి కృషితో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, రాంనరేష్ కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘాల పాత్ర కీలకం


సహకార సంఘం జెండాను ఆవిష్కరించిన సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ నర్సింహులు

మోతీనగర్: వికసిత్ భారత్ నిర్మించడంలో సహకార సంఘాల పాత్ర కీలకంగా ఉంటుందని సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. నర్సింహులు అన్నారు. గురువారం 71వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో మోతీనగర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అబ్దుల్ మతిన్, ఎంసీహెచ్‌ఎస్ పాలక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ బస్తీవాసుల వేడుకలు


కేక్ కట్ చేసి వేడుకలో చిత్తారమ్మ బస్తీవాసులు

బాలానగర్: చిత్తారమ్మ బస్తీలో డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులు 5 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బస్తీ వాసులు కేక్ కట్ చేసి గురువారం వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ అధ్యక్షుడు దర్శనం శాఖయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చిందని, మా బస్తీ వాసులకు సొంతింటి కల అనేది నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కృష్ణ, రమేష్, శ్యాముల్, అరుణ, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.



హైదర్‌నగర్‌లోని వరుణ్ మోటార్స్ షోరూంలో నూతన స్విఫ్ట్ డిజైర్ కారును పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్విఫ్ట్ డిజైర్ కారులో ఎలక్ట్రిక్ సన్ రూఫ్, 9 ఇంచ్ టచ్ స్క్రీన్, 360 డిగ్రీ కెమెరా, వైర్‌లెస్ చార్జర్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, 6 ఎయిర్ బ్యాగ్స్, పెట్రోలియం, సీఎన్‌జీ సదుపాయం వంటి అనేక సౌకర్యాలున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్, పోతుల రాజేందర్, సత్యనారాయణ, ఎండీ ఇబ్రహీం, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు. - ఆల్విన్‌కాలనీ


బాలానగర్‌లోని ఎస్‌ఎస్‌కెకె పాఠశాలలో స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు

వేషధారణలో ఆకట్టుకున్న బాలలు

- పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం
- బ్యాగులు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

బాలల దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. గురువారం బాలల దినోత్సవాన్ని విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ సబిహాబేగంతో కలిసి పుస్తకాలతో కూడిన బ్యాగ్ కిట్లను అందించారు. - కూకట్‌పల్లి(జోన్ బృందం)


బ్యాగ్ కిట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్


వేడుకల్లో కార్పొరేటర్ సత్యనారాయణ


దయార్‌గూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..


మూసాపేట ప్రగతినగర్ కాలనీలోని శ్రీ సాయి విద్యానికేతన్‌లో సమరయోధుల వేషధారణలో..


పంచశీల స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవంలో..


శంషీగూడ జడ్పీహెచ్‌ఎస్‌లో ..



ఆల్విన్‌కాలనీ ఎస్‌ఎస్‌డీ గ్రామర్ స్కూల్‌లో..


సే-నో-టు-డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించిన ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

రాత్రి పూట వేర్వేరు చోట్ల దారి దోపిడీ

- బాధితుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- ద్విచక్ర వాహనదారులే లక్ష్యంగా చోరీలు

కేపీహెచ్‌బీకాలనీ: అర్ధరాత్రి నిర్మానుష్య ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలపై వెళుతున్న వారిని లక్ష్యంగా చేసుకొని దారి దోపిడీకి పాల్పడిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట ప్రాంతంలో నివాసం ఉండే మురహరిశెట్టి అంకమరావు (31) పని నిమిత్తం మంగళవారం రాత్రి 8 గంటలకు కైత్లాపూర్ వెళ్లాడు. తిరిగి రాత్రి 11:30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై కేపీహెచ్‌బీ 4వ ఫేజు రోడ్డు మీదుగా రోడ్డు నెంబర్ 1 వైపు వెళుతున్నాడు. ఇదే సమయంలో ఎదురుగా పరుగెత్తుతూ వచ్చిన ఇద్దరు హిజ్రాలు.. ముందు ఇద్దరు రౌడీలు బెదిరింపులకు పాల్పడుతున్నారిని, వెళ్లిపోమని చెప్పినా వెళ్లలేదు. అయినప్పటికీ అదే విధంగా కొద్ది దూరం వెళ్లగానే ఇద్దరు వ్యక్తులు మాస్కులు ధరించి ద్విచక్ర వాహనంపై ఎదురుగా వచ్చి వాహనం ఆపారు. వెంటనే మరో ద్విచక్ర వాహనంపై మరో ఇద్దరు వ్యక్తులు వచ్చి కత్తిని చూపుతూ అంకమరావు మెడలోని తులంన్నర బంగారు గొలుసును, జేబులోని సెల్‌ఫోన్ లాక్కున్నారు. డబ్బుల కోసం వెతకగా లేవని చెప్పడంతో బైక్ తాళం తీసుకొని వెళ్లిపోయారు.

మరో వ్యక్తి వద్ద సెల్‌ఫోన్...

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శనకుమల వెంకట సురేష్ ఈ నెల 9న హైదరాబాద్‌లో బోరబండలో ఉండే స్నేహితుడి వద్దకు వచ్చాడు. తన స్నేహితుడితో కలిసి మూడు రోజుల పాటు నగరంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత తన స్నేహితుడితో కలిసి కేపీహెచ్‌బీ ప్రాంతంలో డిన్నర్ చేసేందుకు వచ్చాడు. డిన్నర్ చేసి తిరిగి రోడ్డు నెంబర్ 1 నుంచి నాలుగవ ఫేజ్ వైపు వెళుతుండగా ఖాళీ ప్రదేశంలో మూత్ర విసర్జనకు ఆగారు. అదే సమయంలో మాస్కులు ధరించి అక్కడికి వచ్చిన నలుగురు వ్యక్తులు వీరిని బెదిరించి జేబులు చెక్ చేశారు. వీరి వద్ద ఉన్న సెల్ ఫోన్ తీసుకోవడంతో పాటు డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. లేవని చెప్పడంతో బెదిరించి వెళ్లిపోయారు. ఈ మేరకు ఇద్దరు బాధితులు ఇచ్చిన వేరు వేరు ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రూపు-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-3 రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన టీజీపీఎస్సీ గ్రూప్-3 రాత పరీక్ష పై సమీక్షా సమావేశానికి డీఆర్‌ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెకర్ మాట్లాడుతూ.. చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వారి వారికి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ, ఏలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ప్రతి ఒక అంశము నియమ నిబంధనల ప్రకారం చేయాలని, మీకు కేటాయించినంత వరకు మాత్రమే మీరు మీ విధులను నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరితో సమన్వయం చేసుకుంటూ గ్రుప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. భద్రత పోలీసుశాఖ వారితో, నిరంతరాయ విద్యుత్తు, త్రాగునీరు, అదనపు బస్సులు సంబంధిత శాఖల అధికారులతో కోఆర్డినేట్ చేసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు ఒకరోజు ముందుగానే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను పరిశీలించుకోవాలన్నారు. పరీక్షా సెంటర్లలో రూట్ మ్యాప్‌లు, సైన్ బోర్డ్స్, సీటింగ్ అరేంజ్‌మెంట్ వంటి వాటిని సరిగ్గా ఉన్నాయా లేదా అని పరిశీలించాలని సూచించారు. ఈ పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులందరీ సెల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు వారి నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

వికారాబాద్ కలెక్టర్‌పై దాడికి నిరసనగా ఆందోళన

సాక్షి, సిటీ బ్యూరో: వికారాబాద్ కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడికి నిరసనగా టీజీఈజేఏసీ పిలుపు మేరకు గురువారం మేడ్చల్ కలెక్టరేట్‌లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ఆందోళనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానం లాంటి వారని, ఉద్యోగులకు వ్యక్తిగత ఎజెండా ఏమీ ఉండదన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించడం, ప్రజలకు తెలియజేయడం మాత్రమే వారి విధిగా భావిస్తారన్నారు. అలాంటి వారి మీద దాడి చేయటం అమానుషమన్నారు. దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో టీజీఓ జనరల్ సెక్రెటరీ డాక్టర్ కురుమూర్తి, వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమారి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసీ ప్రతినిధులు, ఉద్యోగస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



నేడు డయల్ యువర్ డీఎం



మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ హరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఫోన్‌లో ప్రయాణికుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా సలహాలు స్వీకరిస్తామని తెలిపారు. సలహాలు, సూచనలకు **9959226151** నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



మూసాపేట: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ భీమ లింగప్ప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ హబీబ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పవర్‌నగర్ పార్కు, ఆంజనేయ నగర్ రోడ్డు 3, 4, హబీబ్‌నగర్ మసీదు, శ్రీహరి నగర్, ఇంద్రప్రస్థ అపార్టుమెంట్స్, మున్సిపల్ కార్యాలయం వెనుకవైపు, వేంకటేశ్వర ఆలయం, వసుంధర హాస్పిటల్ వెనుక ప్రక్కన, ప్రగతి నగర్, రోడ్డు నెం 3 నుంచి 11 వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

లోక్ మంథన్ కల్చరల్ ఫెస్టివల్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఎగ్జామినేషన్స్ డైరెక్టర్ అరుణ కుమారి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: శిల్పారామంలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న లోక్ మంథన్ 2024 కల్చరల్ ఫెస్టివల్ వాల్ పోస్టర్‌ను జేఎన్‌టీయూలో రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఎగ్జామినేషన్స్ డైరెక్టర్ అరుణ కుమారి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ టెక్నికల్ సెల్ కన్వీనర్ నూకల నాగరాజ్ యాదవ్, పుజిత్, శివమణి, రిషి, తరుణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

డయాబెటీస్ స్టెడ్ వాక్



మోతీనగర్: ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్‌లో గురువారం ఉదయం డయాబెటీస్ స్టెడ్ వాక్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ లయన్ నాగేష్ పంపాటి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఉదయం నడక, యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సభ్యులు అన్ని దేశాల్లో అవగాహన ర్యాలీలు, సదస్సులు, ఉచిత క్యాంపులు నిర్వహించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, డాక్టర్ కె. అనంత రెడ్డి, డాక్టర్ ప్రఫుల్‌రెడ్డి, లయన్ నరసింహరాజు, లయన్ కరుణాకర్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.